## క్లుప్తంగా

### ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

**కోవెలకుంట్ల:** స్థానిక జమ్మలమడుగు చౌరస్తా సమీపంలోని వెంకట రమణ కాలనీలో వెలసిన అష్టలక్ష్మి కల్యాణ వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం ముగిశాయి. చివరి రోజు ఆయా ఆలయాల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణలు, భక్త జనుల కోలాహలం మధ్య వేంకటేశ్వరస్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### విజయ డెయిరీ బోనస్ పంపిణీ



పాడి రైతులకు నగదు అందజేస్తున్న మేనేజర్ మధుసూదన్‌బాబు

**బనగానపల్లెరూరల్:** మండలంలోని చెరువుపల్లె గ్రామంలోని విజయ డెయిరీ పాల కేంద్రంలో బుధవారం 24 మంది పాడి రైతులకు సంస్థ మంజూరు చేసిన బోనస్ రూ.25,007 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ విజయడెయిరీకి పాలు పోసే వారికి సంస్థ లీటర్‌కు రూ.2ల ప్రకారం బోనస్ అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ షాకిర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య పరిష్కారం

**కోవెలకుంట్ల:** సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను అధికారులు పరిష్కరించారు. పీడబ్ల్యూఎస్ ద్వారా గ్రామస్తులకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. పైప్‌లైన్ దెబ్బతినడంతో రెండు రోజుల నుంచి నీటి సరఫరా ఆగిపోయింది. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ విజయ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉపేంధర్‌రెడ్డి బుధవారం గ్రామం చేరుకుని పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి నీటి విడుదలకు చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ

**కోవెలకుంట్ల:** ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారిణి అనురాధ సూచించారు. బుధవారం సంజామల మండలం గిద్దలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆమె తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం, నాడు- నేడు అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే విద్యార్థుల హాజరు, జగనన్న విద్యాకానుక కిట్లు, ట్యాబ్‌ల పంపిణీ వివరాలను ఎంఈఓ సక్రునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పద వ తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎలెక్షన్ జోనల్ ఆఫీసర్ ఉమాకాంత్ రెడ్డి

**అవుకు:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 13వ తేదీన జరుగనున్న నేపథ్యంలో బుధవా రం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను ఎలెక్షన్ జోనల్ ఆఫీసర్ ఉమాకాంత్ రెడ్డి, బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు పరిశీలించారు. అవుకు మండలానికి సంబంధించి పట్టభద్రుల ఓట్లు 1083, ఉపాధ్యాయ ఓట్లు 49 ఉన్నాయని, బీసీ ప్రాథమిక పాఠశాలలో రెండు బూత్‌లను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అజాంఖాన్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్‌ఐ జగదీశ్వర రెడ్డి పాల్గొన్నారు.

### రైతుల అంగీకారంలేకుండా భూముల సర్వే దారుణం

**బనగానపల్లెరూరల్:** స్థానిక జయజ్యోతి సిమెంట్ పరిశ్రమకు రైల్వేలైన్ ఏర్పాటు కోసం రైతుల అంగీకరంలేకుండానే భూముల సర్వే చేయడం దారుణమని సీపీఎం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, జిల్లా నాయకులు సుధాకర్ అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏ పరిశ్రమకైనా భూములను తీసుకోవాలంటే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి 2013 భూసేకరణ చట్ట ప్రకారం వారికి సరైన ధర ఇచ్చి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రైతుల అంగీకరంలేనిదే రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

## మెరుస్తున్న రోడ్లు!



ఫ్లైఓవర్‌పై వాహనాలు వెళ్తున్న దృశ్యం



యు కొత్తపల్లె వద్ద అండర్ పాస్ నిర్మించిన దృశ్యం

**డోన్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమానంగా ప్రాధాన్యనిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏళ్లతరబడి కనీసం మరమ్మతులకు నోచుకోని రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పట్టణాలతోపాటు పల్లెల్లోనూ సీసీ రోడ్లు, పొలాలకు వెళ్లే రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పనులు పూర్తవ్వగా మరికొన్ని వివిధ దశల్లో సాగుతున్నాయి. ఇందులో భాగంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో డోన్ నియోజకవర్గంలో చేపట్టిన రోడ్లు మెరుస్తున్నాయి. ప్రత్యేకించి డోన్ సమీపాన జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుతో కొత్తశోభ సంతరించుకుంది. అన్నీ డబుల్ లైన్ రోడ్లు చేపట్టడంతో రహదారులు కళకళలాడుతున్నాయి. డోన్ పట్టణం నుంచి కొచ్చెర్వు మీదుగా అనంతపురం జిల్లా రాయల చెరువు వరకు రూ. 40 కోట్లతో 38 కి.మీ డబుల్ లైన్ రోడ్డు, డోన్ నుంచి వెంకటాపురం మీదుగా కర్నూలు జిల్లా, క్రిష్ణగిరి మండల కేంద్రం వరకు 22 కి.మీ రోడ్డు నిర్మాణానికి రూ.30 కోట్లు ఖర్చు చేశారు. అదేవిధంగా డోన్ సమీపాన ఎన్‌హెచ్ 44 నుంచి మల్కాపురం మీదుగా బేతంచెర్ల, సిమెంట్‌నగర్, ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె వద్ద 41బీ ఎన్‌హెచ్ వరకు నాలుగు లైన్ల నేషనల్ హైవే టు హైవే 55 కి.మీ కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి రూ. 600 కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. హైదరాబాద్ నుంచి బెంగుళూరు వైపు వెళ్లే ఎన్‌హెచ్ 44 పట్టణం గుండా వెళ్తుండడంతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాలకు వెళ్లేందుకు సుదుపాయమున్న డోన్... రైల్వే జంక్షన్ కావడం ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఆశక్తి చూపే అవకాశం ఉంది.

**అండర్ పాస్ బ్రిడ్జిల ఏర్పాటుతో తగ్గిన ప్రమాదాలు...**

పట్టణ శివారు గుండా హైదరాబాదు నుండి బెంగుళూరు వైపు వెళ్లే 44వ జాతీయ రహదారిపై యు కొత్తపల్లె క్రాస్, కంబాలపాడు క్రాస్ రోడ్ల యందు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ హైవే అథారిటీ శాఖ రూ.60కోట్లు వెచ్చించి అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ బ్రిడ్జిల మూలంగా జాతీయ రహదారిపై ప్రమాదాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. ఈ రెండు అండర్ పాస్ బ్రిడ్జిల మూలంగా పట్టణం రాబోయే రోజుల్లో ఎన్‌హెచ్ దాటి గణనీయంగా విస్తరించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే కంబాలపాడు క్రాస్ రోడ్‌తోపాటు యు కొత్తపల్లె క్రాస్ రోడ్డు వద్ద నిర్మించిన ఫ్లైఓవర్లు ఫ్లడ్‌లైట్లతో రాత్రిళ్లు జిగేల్ మంటున్నాయి.

## బీసీ గురుకులంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోండి

**బేతంచెర్ల:** పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో 2023- 24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చేరేందుకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస గౌడు బుధవారం తెలిపారు. మార్చి 5 నుంచి ఏప్రిల్ 15వ తేదీలోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిభ పరీక్షల ఆధారంగా సీటు కేటాయించడం జరుగుతుందన్నారు.

## 5న చిత్రలేఖన పోటీలు

**నంద్యాల(అర్బన్):** స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాలలోని వివేకనంద ఆడిటోరియంలో ఈ నెల 5వ తేదీన 8వ జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ తెలిపారు. 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని, ప్రవేశ రుసుం రూ.50, ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్ స్కూళ్ల విద్యార్థులకు రూ.20 చెల్లించాలని చెప్పారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి కింద 2 గ్రాముల బంగారు పతకం, ప్రశంశ పత్రం, ద్వితీయ బహుమతి కింద 20 గ్రాముల వెండి పతకం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని వివరాలకు సెల్ 9966639299 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



ఎమ్మెల్యే కాటసానిని కలిసిన స్థానిక సంస్థల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్

**బనగానపల్లె:** స్థానిక సంస్థల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్‌కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, మంచి మెజార్టీతో గెలిపిస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ ఎమ్మెల్యే కాటసానిని పట్టణంలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కాటసానికి శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి ఎంపీటీసీ సభ్యులందరితో డాక్టర్ మధుసూదన్‌కు ఓట్లు వేయించి గెలిపించి, జగనన్న కానుకగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి, కర్నూలు 41వ వార్డు కార్పొరేటర్ కౌన్సిలర్ శ్వేతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్మాణానికి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె:** టీటీడీ దేవాలయాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండలంలోని యాగంటిపల్లె గ్రామం హరిజనవాడలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ రూ.10లక్షల ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని బుధవారం ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ హిందూ సంప్రదాయం సజీవంగా ఉండాలన్నదే టీటీడీ లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో సుమారు 900 ఆలయాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యాగంటిపల్లె గ్రామంలో నిర్మించిన ఈ ఆలయం కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభోత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి వరలక్ష్మీ, ఎంపీటీసీ మారం లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, పారిశ్రామికవేత్త దొనపాటియాగంటి రెడ్డి, శివప్రసాదరెడ్డి, కళాధర్‌రెడ్డి, యామ పుల్లారెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి శివరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బోయవెంకట రాముడు, మారం ఈశ్వరయ్య, బుచ్చివెంకటయ్యనారాయణదాసు, సమరసతసేన ఫౌండేషన్ రాయలసీమ ధర్మప్రచార ఈశ్వరరెడ్డి, నంద్యాల జిల్లా కన్వీనర్ మాధవరెడ్డి, నాగమల్లారెడ్డి, నాగమోహన్‌రెడ్డి, ధర్మప్రచార్ బాల ఈశ్వర రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

## వెన్నపూస విజయానికి కృషి చేద్దాం

**కొలిమిగుండ్ల:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి విజయానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో జెడ్పీ చైర్మన్ సమావేశమై ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. రవీంద్రారెడ్డి విద్యార్థి దశలోనే నుంచే రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు చేసి విద్యారంగ పరిరక్షణకు కృషి చేశారన్నారు. మంచి వ్యక్తి,విద్యావంతుడైన ఆయన మండలిలో ఉంటే నిరుద్యోగుల సమస్యల కోసం కృషి చేస్తారని చెప్పారు. అంతకు ముందు ఎన్నికలకు సంబంధించిన ప్రచార బ్రోచర్లు విడుదల చేశా రు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, గొర్విమానుపల్లె సర్పంచ్ రామాంజనేయులు, బెలుం ఉప సర్పంచ్ మహేశ్వరరెడ్డి, నాయకులు యర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగదీష్, తోట శివశంకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బయ్య, గోపాల్‌రెడ్డి, బీగాల వెంకట సుబ్బయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్లు విడుదల చేస్తున్న జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి

## బేతంచెర్ల ఎస్‌ఐగా శివ శంకర్ నాయక్



**బేతంచెర్ల:** బేతంచెర్ల ఎస్‌ఐగా శివశంకర్ నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధు లు నిర్వహిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసులు నంద్యాల పట్టణ మూడవ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అవ్వగా ఆయన ఆయన స్థానంలో బనగానపల్లెలో విధులు నిర్వర్తిస్తున్న శివ శంకర్ నాయక్ ఇక్కడికి వచ్చారు. ఈ మేరకు సీఐ ప్రియతం రెడ్డిని కలిసి బాధ్యతలు చేపట్టారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకొని, శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా పెడతామని ఈ సందర్భంగా ఎస్‌ఐ తెలిపారు.

## గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

**ప్యాపిలి:** గర్భిణులు తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారిణి వాణిశ్రీ అన్నారు. పట్టణంలోని నాలుగో అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం వైద్య సిబ్బందితో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు ఆకుకూరలు, సజ్జలు, గుడ్లు, పాలు తీసుకోవాలన్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు 2 సంవత్సరాల వయసు వరకు బిడ్డ బరువు పెరిగే విధంగా చూడాలన్నారు. శిశువుకు తప్పని సరిగా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు.

## మహిళ ఆత్మహత్య



మృతి చెందిన గౌరి

**డోన్ రూరల్:** స్థానిక కొండపేటకు చెందిన వివాహిత గౌరి(37) బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. బంధువులు తెలిపిన వివరాల మేరకు ఆ మహిళకు రూ. 9లక్షలు అప్పులు ఉన్నాయి. అప్పుల బాధ భరించలేక మస్తాపానికి గురై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలికి భర్త రామాంజినేయులు, కుమారుడు, కూతురు ఉన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

### వేధింపుల కేసు నమోదు

**బనగానపల్లెరూరల్:** పట్టణంలోని ఎన్జీవో కాలనీకి చెందిన వివాహిత బోమ్మెర తేజస్విని ఫిర్యాదు మేరకు ఆమె భర్త ప్రభాకర్‌పై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామిరెడ్డి బుధవారం తెలిపారు. కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న తేజస్వినికి ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన సత్యబాబు కుమారుడు ప్రభాకర్‌తో 2021వ సంవత్సరంలో వివాహం జరిగింది. అయితే కొంత కాలం నుంచి భర్త ప్రభాకర్ ఆయన తల్లిదండ్రులు సత్యబాబు, శివమ్మ, మరదులు అధనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడుతున్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామిరెడ్డి తెలిపారు.

### క్రైం కార్నర్

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కోవెలకుంట్ల:** కర్ణాటక రాష్ట్రంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోవెలకుంట్ల మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి(40) ఆ రాష్ట్రంలోని చిత్రదుర్గ సమీపంలో కంకర క్వారీలో పనిచేస్తున్నాడు. పని ముగించుకుని బైక్‌పై తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న మినీలారీ ఢీకొని అక్కడిక్కడే దుర్మణం చెందాడు. అక్కడి పోలీసులు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేయడంతో బుధవారం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీగా ఉత్తములను ఎన్నుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

**డోన్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తములను ఎన్నుకోవాలని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో బుధవారం డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులతో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెన్నుపూస నరేష్‌కుమార్‌రెడ్డి, కుమారస్వామిరెడ్డి నేతృత్వంలో జరిగిన సమావేశంలో శ్రీరాములు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. విద్యాధికులు, హైకోర్టు న్యాయవాది అయిన రవీంద్రారెడ్డి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో వెన్నుపూస గోపాల్‌రెడ్డిని గెలిపించిన విధంగానే అత్యధిక మెజార్టీతో రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుసేన్, ప్యాపిలి జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరాంరెడ్డి, నాయకులు బోరా మల్లికార్జునరెడ్డి, పోస్టుపసాద్, దినేష్‌గౌడ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రోయింగ్ పోటీల్లో బంగారు పతకాలు



పతకాలు సాధించిన వెంకటనారాయణ

**ప్యాపిలి:** పట్టణానికి చెందిన కొంగనపల్లె వెంకటనారాయణ రోయింగ్ పోటీల్లో ప్రతిభ చాటుతున్నాడు. గతనెల 20 నుంచి 26వ తేదీవరకు మహారాష్ట్రలోని పూణెలో ఏడు రోజుల పాటు జరిగిన 40వ జాతీయస్థాయి రోయింగ్ పోటీల్లో వెంకటరమణ పాల్గొన్నాడు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, హరియాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలో వెంకటనారాయణ ఏపీ తరుపున పోటీపడ్డాడు. 2000 మీటర్ల దూరాన్ని కేవలం 8 నిమిషాల 14 సెకెన్లలో, 500 మీటర్ల దూరాన్ని నిమిషం 50 సెకెన్ల వ్యవధిలో చేరుకున్నాడు. రెండు విభాగాల్లోనూ బంగారు పతకాలు సాధించిన వెంకటనారాయణను స్థానికులు అభినందనలు తెలిపారు.

## క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్

**డోన్ టౌన్:** విద్యార్థులు క్రమ శిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పాతపేట హెచ్‌ఎం పద్మావతమ్మ, ఉపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి, మైండ్ కోచ్, మెమోరీ ట్రైనర్ మాధవస్వా తెలిపారు. బుధవారం 10వ తరగతి పరీక్షలకు ఏలా సన్నద్ధం కావాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక కొండపేటని బీసీ హాస్టల్ విద్యార్థులతోపాటు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, లోకల్ ఫండ్ హైస్కూల్లో విద్యార్థులకు మాధవ స్వామి అవగాహన కల్పించారు. టీవీ, మొబైల్, టీనేజ్ మిత్రుల ప్రాబ్లమ్స్, సైకాలజీ ప్రాబ్లమ్స్ ఎలా ఉంటాయి... వాటిని అధిగమించి లక్ష్యం వైపు ఏలా అడుగులు వేయాలనే విషయాలను ఆయన విద్యార్థులకు విశదీకరించారు. తెల్లవారు జాముని నిద్రలేవం... యోగా, ధ్యానం ప్రాధాన్యతను వివరించారు. ప్రాణాళిక బద్ధంగా చదివితే పబ్లిక్ పరీక్షల్లో 10కి 10 పాయింట్లు సాధిస్తారని సూచించారు.

## తొలిరోజు 80 శాతం పంపిణీ

**కోవెలకుంట్ల:** 'వైఎస్సార్ పింఛన్ కానుక' పథకం ద్వారా లబ్ధిదారులకు మార్చి నగదు ఠంచన్‌గా అందింది. కోవెలకుంట్ల, సంజామల మండలాల్లోని ఆయా గ్రామాల్లో బుధవారం తెల్లారక ముందే పింఛన్ల పంపిణీ కొనసాగింది. కోవెలకుంట్ల మండలంలోని 17 గ్రామ పంచాయితీల్లోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ నెలకు సంబంధించి 5,898 వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, చేనేత తదితర పింఛన్లు ఉన్నాయి. తొలిరోజున ఆయా గ్రామ వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లవద్దకు వెళ్లి 4,720మందికి అందజేసి 80శాతం సాధించినట్లు ఎంపీడీఓ మహబూబ్ దౌలా పేర్కొన్నారు. అలాగే సంజామల మండలంలో 11 గ్రామ సచివాలయాల పరిధిలో 5,182 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజు 80 శాతం మందికి అందజేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

**బేతంచెర్ల:** మండలంలోని ఆయా గ్రామాల్లో మార్చి నెలకు సంబంధించి పింఛన్లను బుధవారం ఉదయం నుంచి వలంటీర్లు పంపిణీ చేపట్టారు. బుగ్గానిపల్లెకు చెందిన వృద్ధురాలు సలీమ కాలు విరిగి అంబాపురం గ్రామంలో ఉండటంతో వలంటీర్ దీపిక అక్కడకు వెళ్లి నగదు అందజేశారు.

**అవుకు:** మండల పరిధిలో బుధవారం తెల్లవారు జాము నుంచే వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. మండలంలో ఈనెలకు సంబంధించి 6,662 మంది పింఛన్‌దారులు ఉండగా 4865 మందికి గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో కలసి వలంటీర్లు పంపిణీ చేశారు. మొదటి రోజే 73 శాతం పంపిణీ పూర్తి చేశామని, 4865 మంది లబ్ధిదారులకు రూ.1,34,42,000 అందజేశామని ఎంపీడీఓ అజాంఖాన్ తెలిపారు.

**తీరిన ఇబ్బందులు...**

**డోన్ టౌన్:** ప్రభుత్వ చొరువతో వేలిముద్రలు పడని పింఛన్‌దారులైన వృద్ధుల ఇబ్బందులు తీరాయి. మార్చి ఒకటవ తేదీ బుధవారం తెల్లవారు జాము నుంచే సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పింఛన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలు ముద్రలు పడని లబ్ధిదారులకు ఫేస్ రికగ్నైజేషన్‌తో పింఛన్ సొమ్ము అందజేశారు. దీంతో వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను గుర్తించి పరిష్కారం చూపిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు వృద్ధులు. పింఛన్ల పంపిణీలో జిల్లాలోనే డోన్ మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 5454 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా మొదటి రోజే 4930 మందికి నగదు అందజేసి 90.39శాతం పూర్తి చేశామన్నారు. సచివాలయం సిబ్బంది, వలంటీర్లను ఆయన అభినందించారు.

## వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కొలిమిగుండ్ల:** రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. మండల కేంద్రం కొలిమిగుండ్లలోని ప్రధాన రహదారి చెంతనే నూతనంగా నిర్మించతలపెట్టిన వాల్మీకి ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజల అనంతరం ఆయన భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ వాల్మీకి ఏఒక్కరికీ చెందిన వ్యక్తి కాదని, సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులకు పెద్దపీట వేశారని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్ పదవులు కల్పించి రాజకీయంగా ప్రోత్సహిస్తున్నారని వివరించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డికి వాల్మీకి ఐక్యపోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోవిందునాయుడు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాల్మీకి సంఘం నాయకులు జెడ్పీ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉలవల నరసింహుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, నాయకులు పేరం సూర్యనారాయణరెడ్డి, నందకిషోర్‌రెడ్డి,వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు హుశేనయ్య, ప్రధాన కార్యదర్శి బాలహుశేని నాయుడు, కోశాధికారి ఓబులేసు, సెక్రటరీ సుంకప్ప, మాజీ మండల అధ్యక్షుడు సీతారామయ్య , నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు, టీసీ వెంకట్రాముడు, రామాంజనేయులు, జగదీష్, కంబయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు, కొలిమిగుండ్ల, తోళ్లమడుగు, గొర్విమానుపల్లె సర్పంచ్‌లు శివరాముడు, మొలక రాజారెడ్డి, రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందుల చట్టాలపై అవగాహన ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారులు వరలక్ష్మి, మోహన్‌రావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

**డోన్ రూరల్:** డీలర్లకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారులు శ్రీమతి పీఎల్ వరలక్ష్మి, మోహన్‌రావు తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం దేశి శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న డీలర్లకు వీడ్కోలు సభ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారులు శిక్షణ పూర్తి చేసుకున్న డీలర్లకు సర్టిఫికెట్లు అందించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏ పంటకు ఏ మందులు వాడాలో డీలర్లు రైతులకు తెలియజేయాలన్నారు. డీలర్లు వ్యవసాయ శాఖ, రైతులకు మధ్య వారధిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ యోగిరెడ్డి, మార్కెట్ యార్డు సెకరెటరీ ఆదినారాయణ, మండల వ్యవసాయ అధికారులు అబ్దుల్‌షఫీ, కిరణ్‌కుమార్, షేక్షావలి, నవీన, విస్తరణ అధికారి చంద్రశేఖర్, డోన్, బేతంచెర్ల, ప్యాపిలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాలలోని డీలర్లు పాల్గొన్నారు.